
స్త్రీవాద విశిష్ట సంచిక



# భర్తలు



ఆమె ఉద్యోగిని
అందుకే ఆమె భర్తకు దుఃఖం
ఈమె ఇంటివద్దే ఉంటుంది
ఈమె భర్తకు అప్‌సెట్

ఆమె చాలా సన్నము
ఆ భర్త కందుకే కోపం
ఈమె చాలా లావు
ఈ భర్త కసురుకుంటాడు

ఆమెకు అందం వున్నా
ఆమె భర్తకు ఏదో వెలితి
అనుమానాల్తో బాధపడ్తుంటాడు
ఎప్పుడూ కుతకుతమంటాడు

ఈమె మాటకారి
అందుకే భర్త అయిష్టపడ్తాడు
ఆమె మౌనంగా వుంటుంది
అయినా భర్త ఓర్చుకోలేకపోతుంటాడు

ఈమె ఇల్లు అపరిశుభ్రం
భర్త ఎప్పుడూ సణుగుతుంటాడు
ఆమె ఇల్లు తళతళలాడ్తుంది
ఆమె భర్త ఎప్పుడూ నసుగుతుంటాడు

ఆమె ఎప్పుడూ ఆడంబరంగా వుంటుంది
'ఎవరికోసం' అంటాడా భర్త
ఈమె నిరాడంబరంగా వుంటుంది
మొద్దుమనిషంటాడీ భర్త

అసలు
భార్యనిష్టపడే
భర్త కనబడేనా?

మరాఠి మూలం: శోభా భగత్

తెలుగు అనువాదం: ఎనిశెట్టి శంకర్

## ఈవారం కథ

గోదావరి జిల్లాలో ఆకుపచ్చని తివాసీలు పరచినట్టున్న నేల మధ్య దూసుకుపోతున్నది ఎక్స్‌ప్రెస్ రైలు. రిజర్వేషన్ కంపార్టుమెంటులో విసురుగా వస్తున్న చలిగాలికి పైటకొంగు మెడచుట్టూ కప్పుకుని ఒళ్ళో ఏడాది పిల్ల నిలవకుండా ఇటూ అటూ జారిపోతుంటే జాగ్రత్తగా పట్టుకునే కిటికీ నుంచి బయటికి చూస్తూ కూర్చున్నది సుమిత్ర.



కుప్పపోసినట్టున్న ఆ ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదించే ప్రశాంతమైన పరిస్థితిలో లేదు ఆమె మనసు. అంతులేని ఆలోచనలు బుర్రలో తిరిగిపోతున్నాయి.

నిశ్శబ్దంగా, నిర్లిప్తంగా వున్న సుమిత్రని చూసి ఏమనిపించిందో ఎదుటి సీట్లో కూర్చున్న ఆమెకి. "ఎక్కడికి వెడుతున్నావమ్మా! అత్తింటికా! పుట్టింటికా!" అని పలకరించింది.

ఆమె గొంతు మార్దవంగానే వుంది అయినా సుమిత్ర గుండె భగ్గున మండింది.

ఏం! ఆడవాళ్ళు వెడితే ఈ రెండు చోట్లకి తప్ప వేరే చోటుకి కాకూడదా! ఇలాంటి పరిమితుల్లోనే తోటి ఆడదాన్ని బంధించి వికృతపు ఆనందం అనుభవిస్తుంది ఈ మహిళా సమాజం.

"ఏదో చోటుకు లెండి" చాలా అయిష్టంగా జవాబిచ్చి మళ్ళీ తన ఆలోచనలలో మునిగిపోయింది.

పిల్ల కాసేపు ఆడి ఆడి నిద్రకి ఒరిగింది. పచ్చని పాలబుగ్గలు, ముఖం మీదికి పడుతున్న నల్లని ఒత్తయిన జుత్తు, అమాయకంగా, హాయిగా నిద్రపోతున్న కూతురిని చూసి నిట్టూర్చింది.

పుట్టింట్లో జరిగిన సంఘటన ఒకటి జ్ఞాపకం వచ్చింది. హాల్లో కూర్చుని లేసు అల్లుతోంది తను పక్కింటి వర్ధని వచ్చి పాపని ఆడిస్తోంది "ఆకేసి బువ్వేసి..."

వర్ధని తన చేతిలో ఒక్కొక్క ముద్ద పెట్టినట్టు అభినయిస్తుంటే ఏదో అర్థమైనట్టు కిలకిలా నవ్వుతోంది పాపాయి.

ఆ శబ్దానికి తల ఎత్తింది సుమిత్ర. పాట చివర ఏం జరుగుతుందో తెలుసు పాపాయికి.




# ఫన్నీ పన్నీ

మెంటల్ హాస్పిటల్లో ఓ పేషెంట్ నీళ్ళలోకి గాలం వేస్తున్నట్టుగా చేతుల్తో అభినయిస్తున్నాడు. అటు వెళ్ళిన డాక్టర్ పేషెంట్‌ని పలకరిద్దామని "ఎన్ని చేపలు పట్టావ్?" అనడిగాడు.

"నీ కేవన్నా పిచ్చా- నీళ్ళులేకుండా చేపలెలా ఉంటాయి" అన్నాడు.




"నర్స్! ఆపరేషన్ అయిపోయింది. పేషెంట్‌ని బైటికి తీసికెళ్ళిపో." బాగా తాగి వున్న డాక్టర్ చెప్పాడు.

"డాక్టర్ మీరింకా ఆపరేషన్ మొదలెట్టలేదు" నర్స్ చెప్పింది.

"పిచ్చిదానా నేనిప్పటిదాకా చేసిందేమిటి?"

"ఆపరేషన్ టేబుల్‌కి ఓ కాలు కోసేసారు."

వర్ధని చక్కిలిగింతలు పెట్టేస్తుంది. అందుకే చేయి లాక్కోవాలని శతవిధాల ప్రయత్నిస్తోంది. కాని వర్ధని వదిలితేనా!

"అత్తారింటికి దారేదమ్మా..." అంటూ కితకితలు పెట్టి పాపాయి తెరలు తెరలుగా నవ్వుతూ గుక్కతిప్పుకోలేక అవస్థపడుతుంటే వినోదిస్తోంది. సుమిత్ర చటుక్కున లేచింది. వర్ధని చేతిలోంచి పాపని లాక్కుంది. అప్పటికే నవ్వి నవ్వి అలసిపోయిన పాప కళ్ళలో నీళ్ళు తిరిగిపోతున్నాయి.

"ఏం చిట్టితల్లీ! వర్ధని అల్లరి పెడుతోందా!" కూతురుని హృదయానికి హత్తుకుంది.

"ఏం వర్ధనీ! ఇది పుట్టి ఇంకా ఏడాదైనా వెళ్ళలేదు. అప్పుడే అత్తారింటికి వెళ్ళాలని దీవించేస్తున్నావా?" అంది తీవ్రంగా. వర్ధని తల దించుకుంది.

"ఇలాంటి పిచ్చి మాటలు, ఆటలు కట్టిపెట్టి టెన్త్ క్లాసు ఈసారైనా గట్టెక్కించే ప్రయత్నం చెయ్యి" పాపని తీసుకుని విసుగుతో లోపలికి వచ్చేసింది సుమిత్ర. తరువాత ఆలోచిస్తే అసలు వర్ధని మీద అంత కోపం చూపడం తనదే పొరపాటు అనిపించింది. ఆ పిల్ల ఏం చేస్తుంది. పెరిగిన వాతావరణం, చుట్టూ వున్న సమాజం ఆ పిల్లకి అంతవరకే ఆటపాటలు నేర్పాయి. కానీ ఆ పాట చివరి చరణం వ్యక్తిగతంగా తన గొంతులో పదునుగా దిగబడినట్టే బాధ కలిగింది. అది భరించలేకే అనవసరంగా వర్ధనిని విసుక్కుంది. ఇప్పుడు రైలులోనూ అదే ప్రశ్న. ఆడది పుట్టింటికో, అత్తింటికో తప్ప ఇంకెక్కడికీ వెళ్ళకూడదా? ఈ రెండు చోట్ల మినహా మరెక్కడా జీవితం గడపకూడదా?

కాన్పుకని వచ్చి దాదాపు ఆర్నెల్లనుంచీ పుట్టింట్లోనే వుంది తను. పాప పుట్టిన ఆర్నెల్ల వరకు ఈ విషయంలో ఎవరూ పెద్దగా మాట్లాడలేదు.

తరవాత... అమ్మా, నాన్న, చెల్లెలు వాళ్ళందరి ప్రవర్తనలో మార్పు కనిపించింది.

ముందు పక్కింటి కాంతమ్మ బల్లెం విసిరింది.

"ఏమేవ్ కోడలా! అత్తారింటికి ప్రయాణం ఎప్పుడు కదుతున్నావు?"

సమాధానం చెప్పలేదు సుమిత్ర. తర్వాత పనిమనిషి ... ఇంట్లో కుటుంబ సభ్యులు.

వరసగా రోజూ వేధిస్తుంటే చివరికి మెల్లగా చెప్పింది.

"నేను వెళ్ళను"

ఊహించని ఆ సమాధానం విని అందరూ ఒక్కసారి అదిరిపడ్డారు. అయోమయంగా సుమిత్రవైపు చూశారు. తండ్రి ముందు తేరుకున్నాడు.

"వెళ్ళవూ... ఎందుకని?" అన్నాడాయన.

"నాకు ఇష్టం లేదు" అంది స్పష్టంగా.

తల్లి రుక్మిణమ్మ నెత్తీనోరూ మొత్తుకుంది.

"అలా అంటావేమిటే! ఇక రేపో మాపో నీ ప్రయాణం అని మేమంతా అనుకుంటుంటే



## ఫోన్‌ల ప్రేమ

నీలమ్ ఈ మధ్య హీరోయిన్ వేషాల గురించి కన్నా తన ఫోన్ నంబరును మూడు రోజులకు ఒకసారి మార్చుకునే పని మీద బిజీగా వుంది. నీలమ్ ఎంత వేగంగా నంబరు మార్చుకుంటోందో అంతకన్నా వేగంగా బాబీడియోల్ కొత్త నంబర్లను కనుక్కుని ఫోన్లు చేస్తున్నాడు. ఫోను ద్వారా మళ్ళీ తన ప్రేమను పునరుద్ధరించుకోవాలని కృషి చేస్తున్నాడు. తండ్రి ధర్మేంద్ర, అన్న సన్నీడియోల్ మాదిరిగా ముందు పెళ్ళి చేసుకుని, తర్వాత ప్రియురాలిని వెదుక్కుంటే ఫలితం కనిపించవచ్చేమో!

శివసూర్య


## ఘన్నీఘమ్మీ




"రాకేష్ తనని పెళ్ళి చేసుకోమన్నాడు. తనని ఆనంద పరచమన్నాడు." శాలిని స్నేహితురాలితో చెప్పింది.

"మరి రెండిటిలో ఏది చెయ్యదల్చుకున్నావ్?" స్నేహితురాలు అడిగింది.

*




"1992లో జర్మన్లు 170 మిలియన్లు, ఇంగ్లీషువారు 160 మిలియన్లు, ఫ్రెంచివారు 100 మిలియన్లు కండోమ్స్ ఉపయోగించారు. మనం వారిని అధిగమించవచ్చు. కాని త్వరపడాలి."

ఈ మాటలన్నది ఎవరో తెలుసా?

ఫ్రాన్స్ ఆరోగ్యమంత్రి ఫిలిప్ డౌస్ట్- బ్లేజ్.

ఇదేం పోటీ అండీ?

---

వుంటుంది. ఆ ఇంట్లో ఒక్క నిమిషం గడపడానికి మానసికంగా చిత్రహింసలు పడుతున్నాను. అదే ఊర్లో వేరే కాపురం వుందాం. మీ వాళ్ళకి మీరు ఆర్థికంగా ఎంతైనా సాయం చేసుకోండి. నేను అడ్డు చెప్పను..."

"అక్కడితో ఆపు..." కోపంతో అతని కళ్లు ఎరుపెక్కిపోయాయి.

"మా అమ్మా, చెల్లాయిలు నీకు అంత వెక్కసంగా వున్నారా! వాళ్ళందరినీ వదిలి నేను వేరే వచ్చేది కల్ల. ఇష్టమైతే నాతో రా. లేకపోతే లేదు" అని వెంటనే సూట్‌కేస్ సర్దుకుని వెళ్ళిపోయాడు. తను చెప్పినట్టే వింటుందనీ, కాళ్ళావేళ్ళా పడుతుందనీ ఆశించాడు కానీ అలా జరగలేదు.

చిత్తరువులా వుండిపోయింది సుమిత్ర.

"అతనలా అర్థాంతరంగా వెళ్ళిపోతుంటే మాట్లాడవేమే?" అంది రుక్మిణమ్మ అటువచ్చి.

ఇద్దరి మధ్య ఏదో చిన్న గొడవ వచ్చిందనీ, తరువాత అదే సర్దుకుంటుందనీ ఆవిడ భావించింది. కానీ సుమిత్ర ఇలా మొండికేస్తుందనీ, అసలు తిరిగి వెళ్ళనంటుందనీ ఊహించలేదు.

రోజులు గడుస్తున్నకొద్దీ సుమిత్ర మొగుడి ఊసే ఎత్తకపోవడం, ఎప్పుడూ ఏవో పుస్తకాలు ముందు వేసుకుని చదువులో మునగడంతో తల్లికీ, తండ్రికీ ఏదో అనుమానం కలిగింది. పిల్లకి ఆరో నెల కూడా రావడంతో ఇక బహిరంగంగానే గొడవ చేయడం మొదలుపెట్టారు.

"ఇంకా ఎన్నాళ్ళు పుట్టింట్లో గడుపుతావు. మీ ఆయనకి ఉత్తరం రాయి, వచ్చి తీసుకెళ్ళమని."

"నేను రాయను. వెళ్ళను."

'వెళ్ళను' అని చల్లగా చెబుతావేమిటి?"

కూతురు ఎందుకు వెళ్లనంటూందో రాఘవయ్యగారికి చూచాయగా తెలుసు. అత్తగారి తీరు సుమిత్రకి నచ్చదు. కానీ అంత మాత్రాన...

అత్తారింటికి భర్త దగ్గరికి ఆడపిల్ల వెళ్ళనంటే ఎలా?

"చూడమ్మా సుమిత్రా..."వీలయినంతవరకు సాత్వికంగానే చెప్పారు.

"అత్తారిల్లు అన్నాక కష్టసుఖాలు రెండూ వుండడం సహజం. సర్దుకుపోతూ వుండాలి"

మూడు నెలల క్రితం భర్త వెళ్ళిపోతూ అన్న మాటలు గుర్తువచ్చాయి సుమిత్రకి. "మా అమ్మ బతికి వున్నంతకాలం నా దగ్గరే వుంటుంది. నీకు రావడానికి ఇష్టం లేకపోతే శాశ్వతంగా ఇక్కడే వుండిపోవచ్చు" పదునైన కత్తితో కోస్తున్నట్టే మాట్లాడాడు. భర్త చదువుకున్న మనిషే తండ్రి కూడా అంతో ఇంతో చదువు సంస్కారం వున్న వ్యక్తి.

కానీ... ఒక్క విషయం వీళ్ళు ఎందుకు గ్రహించరు. భర్త ఇక్కడికి వస్తూనే చెప్పుల్లో కాళ్ళు పెట్టుకుని వున్నంతసేపూ హడావిడిగానే వుంటాడు. నిమిషానికి మూడు సార్లు "ఆలస్యమైంది వెళ్ళిపోవాలి" అంటాడు. అత్తా మామా "ఓ రోజైనా వుండు నాయినా" అని బతిమిలాడతారు.

రామ్మూర్తి చాలా ఇబ్బందిగా, కొత్తగా ఆ పరాయిచోట తనకి అతకదన్నట్టు అతికష్టం మీద ఎలాగో ఓ పూట వుండగలుగుతాడు.

అత్తగారు ఆగ్గగ్గలాడుతూ పూటకి రెండు రకాల ఫలహారాలు చేసి దేవుడికి భక్తిశ్రద్ధలతో నైవేద్యం పెట్టినట్టు అతనికి తెచ్చి పెడుతుంది. ఇక మామగారు బట్టల కొట్లో ఆరువు తెచ్చి నానా హైరానా పడతారు.

"బాబూ. ఈ సూటు సరిపోతుందా" అంటారు కొత్తబట్టలు తెచ్చి.

తల్లీతండ్రీ పడుతున్న పాట్లు సుమిత్రకి కళ్ళలో నీళ్ళు తెప్పిస్తాయి. పూర్వజన్మలో ఎంతో పాపం చేసుకుంది. అందుకే ఈ నికృష్టపు సమాజంలో ఆడపిల్లగా పుట్టింది. మొగుడిని సూటిగా ఒకే ప్రశ్న అడిగింది.

"ఇది మీ అత్తారిల్లే కదా. ఇన్ని మర్యాదలు మీకు జరుగుతున్నా ఒక్క పూట వుండేందుకు తలకిందులైపోతారే. మరి నేను ఒక రోజు కాదు ఒక నెల కాదు సంవత్సరాల తరబడి మీ అమ్మగారితో, చెల్లెళ్ళు, తమ్ముడితో ఎలా గడపాలి?"

సుమిత్రని వింత మృగాన్ని చూసినట్టు చూశాడు. "చాల్లే! నువ్వొక్కదానివే అత్తారింట్లో కాపురం చేస్తున్నట్టు చెబుతున్నావు. అయినా మా ఇంట్లో పడటం నీ అదృష్టం. తెలుసా? మేమంతా ఎంత మంచివాళ్ళం!" అన్నాడు గొప్పగా.

"అవును. అలా సర్దిచెప్పకుంటే బాగానే

---

### దాగుడుమూతల పెళ్ళి



జూహీచావ్లకూ, ఆవిడగారి ప్రియుడు జైమె హతాకూ పెళ్ళయిపోయిందని వినపడుతున్న వదంతుల్ని నమ్మటమా, మానటమా? ఈ మధ్య ఒక షూటింగులో రిషికపూర్‌తో కలిసి నటిస్తూ కనిపించింది జూహీ. డైరెక్ట్‌గా అడగడం ఎందుకని, "మీ హీరోయిన్ పెళ్ళివరకూ వచ్చిందా, ప్రేమలోనే వుందా" అని రిషిని అడిగితే, వెంటనే "పెళ్ళి వరకూనా, మీరు చాలా వెనకబడున్నారు. పెళ్ళి ఎప్పుడో అయిపోయింది" అన్నాడు.

ఆ తర్వాత "ఔను. నాతోనే అయింది. ఈ సినిమాలో" అంటూ కొంటెగా నవ్వాడు.

మరి ఆ వంకర నవ్వుకు అర్థం ఏమిటి?!

— శివసూర్య

"నీ మొండి పట్టుదల నీదే కానీ మా పరువు, మర్యాద ఆలోచించవేం. బయటకి అడుగుపెడితే చాలు చుట్టుపక్కలవారు ఎంత ఎగతాళి చేస్తున్నారో, మీ అమ్మాయి ఇక ఇక్కడే వుండిపోతుంది కాబోలు అని నవ్వుతున్నారు" రుక్మిణమ్మకి కళ్ళలో నీళ్ళు నిండిపోయాయి.

ఓ క్షణం తల్లిని చూస్తే జాలేసింది సుమిత్రకి. పాపం తెల్లవారి లేచి ఈటెల్లాంటి మాటలు ఎన్ని భరిస్తోందో... తన వల్ల.

తండ్రి కూడా తల వంచుకుని దిగులుగా తిరుగుతున్నాడు.

మరి తన మాటో...

సుమిత్ర పెదాలపై విరక్తితో కూడిన నవ్వు వచ్చింది. వైవాహిక జీవితంపై ఎన్నో ఆశలు పెంచుకుని పెళ్ళి పందిట్లోకి అడుగుపెట్టింది. సామాన్యమైన రూపం రామ్మూర్తిది. సుమిత్రతో పోలిస్తే అతడు దిగదిడుపే. అందుకే కాస్త దయ తలచి కట్నం రెండు వేలు తగ్గించి నలభై ఎనిమిది వేలకి ఒప్పుకున్నారు.

గవర్నమెంటు ఆఫీసులో క్లర్క్ అతను. వచ్చే మూడు వేల జీతంతో భార్య, తల్లి, ఇద్దరు చెల్లెళ్ళు, తమ్ముడు ఇంత మంది బతకాలి.

రామ్మూర్తి తల్లి జయమ్మ గీచిన గీటు దాటడు. పెళ్ళయిన కొత్తలో ఓసారి ముచ్చటపడి రూపాయి పెట్టి మల్లెపూలు కొంది సుమిత్ర. దానికి అత్తగారు ఎంత రాద్ధాంతం చేసిందో.

"పూలు పెట్టుకోకపోతే కొంప మునిగిపోతుందా. ఆ డబ్బులు పెడితే కూర ఖర్చు వెళ్ళేది" అంది పొరుగింటావిడతో.

"అయినా సంసారుల ఇళ్ళలో ఈ షోకులేమిటి చెప్పు, మొగుడు ఆఫీసు నుంచి వచ్చేవేళకి ఈవిడ దొరసానిలా తయారవడం, సిగ్గులేకుండా పరసాలు" అత్తగారు నోరు నొక్కుకుని మరీ చెబుతోంది.

సుమిత్ర కందిపోయిన మొహంతో లోపలికొచ్చేసింది. అంతే మరెప్పుడూ పూలు కొనలేదు. మొగుడితో ఓ సినిమా లేదు షికారు లేదు. ముద్దుముచ్చట అంతకన్నా లేదు. గానుగెద్దులాంటి జీవితం. చారు, పచ్చడి, నీళ్ళ మజ్జిగతో భోజనం. ఏడాది కాపురంలో సరైన పోషణ లేక చిక్కి సగమైపోయింది. ఇంట్లో బండెడు చాకిరీ చేయలేక నలిగిపోయేది.

లేడీ డాక్టరు పరీక్షలు చేసి మూడో నెల అని తేల్చింది. ఇక అప్పటి నుంచి అత్తగారు ఎన్ని విసుర్లో.

"ఇదిగో పిల్లా... ఆడపిల్లని కన్నావంటే ఒప్పుకునేది లేదు. తొలిచూలు అమ్మాయి మా ఇంటా వంటా లేదు. వంశోద్ధారకుడు రావలసిందే!"

"ఒక వేళ వదిన నీ మీద కోపంతో ఆడపిల్లనే కంటే అప్పుడేం చేస్తావు?" ఆడబిడ్డ పరిహాసం ఆడింది.

"ఏం చేస్తానా?" అత్త కళ్ళెగరేసింది.

"నా కొడుక్కి రెండో పెళ్ళి చేసుకుంటాను"

సుమిత్రకి వింటేనే కంపరమనిపించింది. ఎంత వేళాకోళంగానైనా పెద్దావిడ అనవలసిన మాటలేనా అవి. కొడుకు మీద సర్వహక్కులు తనవే అన్నట్టు వుండే ఆవిడ ప్రవర్తన చిరాకు కలిగించేది సుమిత్రకి.

కొడుకు ఏ రోజు ఏ రంగు చొక్కా వేసుకువెళ్ళాలో కూడా ఆవిడే నిర్ణయిస్తుంది. దగ్గరుండి భోజనం వడ్డిస్తుంది. ఇక రామ్మూర్తి నెల జీతం తెచ్చి తల్లి చేతుల్లోనే పోస్తాడు. ఇంటి పనులన్నీ సుమిత్రకి పురమాయించి అత్తగారు కొడుకు అవసరాలు గమనించడంలోనే గడిపేది.

ఆ ఇంట్లో తనకు స్వతంత్రం అనేది లేదని అర్థంకావడానికి సుమిత్రకి ఎన్నో రోజులు పట్టలేదు. ఆ ఇంట్లో జీతం బత్తెం లేని పనిమనిషి అంతే తను.

పెళ్ళయిన ఆడబిడ్డ కూడా అడపాదడపా పిల్లల్ని తీసుకుని వస్తూనే వుండేది. ఇంటెడు పనీ పిల్లల చాకిరీ అంతా సుమిత్రకి అప్పగించి అందరూ కబుర్లు చెప్పుకుంటూ కూర్చునేవారు. ఈ పరిస్థితులలో భార్య అనే వ్యక్తి ఎంత బాధపడుతున్నదో గ్రహించే అవసరం రామ్మూర్తికి లేదు. సుమిత్ర ఎప్పుడైనా వేరు కాపురం పేరు ఎత్తగానే చివాలున కోపం వచ్చేదతనికి.

"ఇక్కడ నువ్వేమంత కష్టపడిపోతున్నావు. అసలు మావాళ్ళు ఎందుకు నచ్చరు నీకు."

"అదే నేనూ అనుకుంటున్నాను. కారణమేమిటంటారు. బుద్ధిజ్ఞానం పూర్తిగా వికసించిన పాతికేళ్ళ వయసులో పెళ్ళి చేసుకున్న స్త్రీ ఆత్మాభిమానంతో, గౌరవంతో బతకాలనుకోవడం తప్పెలా అవుతుంది. అత్తగారు, ఆడపడుచు ఆజ్ఞలకు లొంగి పడివుండాలంటారు మీరు. అసలు అది బ్రతుకు అవుతుందా? డిగ్రీలో ఫస్ట్ క్లాస్ తెచ్చు

## ఫన్నీ పన్నీ



ఓ ప్రముఖ దర్శకుడు చెప్పిన విషయం–

పూర్వం హైదరాబాద్‌నుంచి మద్రాసుకి వెళ్ళే ఉదయం విమానం రష్‌గా వుండేది. జనవరి 16 నుంచి పరిస్థితి మారిపోయింది. సాయంత్రం వెళ్ళే విమానం రష్‌గా వుంటోంది. సాయంత్రానికే మద్రాసు చేరిపోయి దాహార్తి తీర్చుకుంటున్నారు...

*



"డాక్టర్ మీరు చేసిన ట్రీట్‌మెంట్ అమోఘం. మీ రుణం ఎలా తీర్చుకోవాలో తెలియడం లేదు."

"క్యాష్ అయితే మంచిది. చెక్ అయినా ఫరవాలేదు."




## ఉగాది కవితలు



పెద్దలు–
వేదాంతానికిగాక
సిద్ధాంతానికీ,
యువకులు –
ఆకారానికిగాక
అంతర్యానికీ,
బాలలు –
అభిమాన హీరోకి కాక
అందుబాటులో వున్న దేశభక్తుడికీ
విలువిచ్చిన రోజే నిజమైన ఉగాది


– తిరునగరి రమేష్‌కుమార్

### 'కా'కిల



కోకిలలు వసంతగానం చేస్తుంటే
కాకులు వాటి గ్రుడ్లు పొదుగుతున్నాయి
అడవికి పాటలెందుకు

### తొలి జల్లు



తొలకరి చినుకులకు
పులకరించింది భూమి
కోపంతో సూర్యుడు ఎర్రబడ్డాడు

– కె.ఎ.ఎస్. భుక్త

కుని అందరిచేత ఎన్నో ప్రశంసలు పొంది చివరికి అత్తింటివారి దయాధర్మాలకి తల ఒగ్గి జీవితం గడపాలా?" అని ఎన్నో అడగాలనుకుంది సుమిత్ర. కానీ నిశ్శబ్దంగా వుండిపోయింది. తన మనసులో భావాలు బయటపెట్టినా ఏమిటి ప్రయోజనం. రామ్మూర్తి గద్దిపోచకంటె తేలిగ్గా తీసిపారేస్తాడు.

"ఇంకెప్పుడూ మా అమ్మ మీద ఎటువంటి ఫిర్యాదులు చేయకు. వినడం కూడా నాకు బాగోదు. అసలు పెళ్ళి చేసుకునే ముందు తెలియదా అత్తారిల్లు అనేది వుంటుందనీ, మొగుడితో సమానంగా అందరినీ ఆదరించాలనీ" అని రామ్మూర్తి ఎత్తి పొడిచాడు.

పెళ్ళికి ముందు ఇవన్నీ ఆలోచించకపోవడం ఘోరమైన నేరమే. అదే చేసి ఇప్పుడు అనుభవిస్తోంది.

"అందుకే ఆడవాళ్ళు ఇరవై ఏళ్ళు రాకుండానే పెళ్ళి చేసుకోవాలోయ్. అప్పుడు ఇలాంటి పిచ్చి పిచ్చి ఆలోచనలు రావు. అత్తగారిని దైవంగా చూసుకునే మంచి బుద్ధి అబ్బుతుంది" అన్నాడు. రామ్మూర్తి.

అవును జ్ఞానమనేది రాకుండానే ఊబిలోకి దిగిపోవడం ఎంతో బాగుంటుంది. అప్పుడు ఆ ఊబే స్వర్గంగా కనబడుతుంది. పెళ్ళానికి కాస్త తెలివితేటలు, ఆకళింపు శక్తి వుంటే మగాడికి ఎంత ప్రమాదమో! తన ఆధిక్యత దెబ్బతింటుందని ఎంత భయమో!

'కానీ మహానుభావా! మీలాంటి మగవాళ్ళు కట్నాల దగ్గర పట్టింపులు సడలించి పెళ్ళిళ్ళు చేసుకోవడం మొదలుపెడితే ఇరవయ్యేం ఖర్మ పదేళ్ళ పెళ్ళికూతుళ్ళు కూడా దొరుకుతారు' అనుకుంది సుమిత్ర.

రామ్మూర్తికి అర్థంకానిది ఒక్కటే. సుమిత్రకి తనవాళ్ళతో ఎందుకు సరిపడడం లేదన్నది. సామాజికంగా దానికి కారణాలు వెతికి విశ్లేషించే ఓపికా, తీరికా అతనికి లేవు. అది అంత ఆలోచించవలసినంత ముఖ్య విషయంగా కూడా అతనికి అనిపించలేదు. స్త్రీ అంటే తరతరాలుగా అతని రక్తంలో నరనరాల్లో జీర్ణించుకుపోయిన తేలిక భావం అతనిని ఆ విషయం ఆలోచించనివ్వడం లేదేమో!

తనవాళ్ళకి, సుమిత్రకి మధ్య వున్న దూరం అతనికి తెలుసు. రానురాను సుమిత్రే తమ దారికి వస్తుందని ధీమా. రాకేం చేస్తుంది? ఎక్కడికి పోతుంది? మగాడిని కాదని ఇవతలికి వచ్చే ఆడదానికి సమాజం ఇచ్చే గౌరవ మర్యాదలు ఏపాటివో ఎవరికి తెలియదు?

అందుకే రామ్మూర్తి అంత నిబ్బరంగా వున్నాడు. సుమిత్ర చేసే వాదన అతను వినదల్చుకోలేదు. ఆమె పడుతున్నవి ఓ కష్టాల కింద అతను భావించలేదు.

జయమ్మ రోజూ తెల్లారగట్టే లేచి వంటింట్లో పనులు చేసుకుంటుంది. నిజమే కానీ కాఫీ కలిపితే తన పిల్లలకి మాత్రమే శ్రద్ధగా తీసుకువచ్చి చేతికి అందిస్తుంది. సుమిత్ర దగ్గరికి వచ్చేసరికి

"అక్కడ స్టవ్ దగ్గర పెట్టాను" అని ఇష్టం లేనట్టుగా విసుక్కుని చెబుతుంది. అభిమానం చంపుకుని సుమిత్ర అక్కడికి వెళ్ళి ఆ కాఫీ గ్లాసు చేతిలోకి తీసుకుంటుంది. అప్పటికి ఆ కాఫీ కలిపి ఏ రెండు మూడు గంటలవుతుందో చప్పగా చల్లారిపోయి వుంటుంది. మళ్ళీ వెచ్చబెట్టుకుందామన్నా స్టౌ మీద అన్నమో, ఏదో ఉడుకుతూ కనిపిస్తుంది. అన్నాలు కూడా వాళ్ళంతా తిన్న తర్వాత మిగిలేదే సుమిత్ర తినడం. అక్కడ వున్న ఏడాది కాలంలో అది సొంత ఇల్లన్న భావన ఏనాడూ కలగలేదు సుమిత్రకి. కేవలం తను ఆ ఇంట్లో పనిమనిషిగా రామ్మూర్తి అవసరాలు తీర్చే యంత్రంగా వుంటున్న విషయం పూర్తిగా గ్రహింపుకి వచ్చి కుమిలిపోయేది.

సగటు అత్తలకు ప్రతినిధి జయమ్మ. కొడుకు తన చేయి దాటిపోవడం ఆమె సహించదు. కొడుకు కాస్తా కోడలి చెప్పచేతల్లోకి వెళ్ళిపోతే ఆ తరువాత తన సంగతి, తన బిడ్డల గతి ఏమిటి? వాళ్ళ పెళ్ళిళ్ళు ఎవరు చేస్తారు? అందుకనే ఆవిడ సుమిత్రకి ఆ ఇంట్లో తగిన స్థానం ఇవ్వలేదు. సుమిత్ర పరిధులు దాటి ఇవతలికి రాకుండా నిమినిమిషం జయమ్మ జాగ్రత్తలు తీసుకుంటూనే వుంటుంది.

మారుతున్న సమాజంలో చదువు, లోకజ్ఞానంతో క్రమేపి వ్యక్తిత్వం పెంచుకుని మనిషిగా స్థిరపడి వైవాహిక జీవితంలో అడుగుపెట్టే ఆడపిల్లకి సాధారణంగా ఆరేళ్ళే ఎదురవుతున్నాయి. అత్తాకోడళ్ళ ఘర్షణ శృతిమించి వరకట్నం హత్యల వరకు దారితీయడం సుమిత్ర వింటూనే వుంది.

ఇంట్లో ఆడవాళ్ల మనస్పర్థలు ముదిరి హత్యల వరకు వచ్చినా మధ్యన వున్న ఆ వరమావవుడు చలించడు. పైపెచ్చు అంతో ఇంటో తల్లీదండ్రికి ఇంకా తన వాళ్ళందరికీ ఓ చేయి వేసి సహాయపడి నవవధువుని తగలబెట్టడం పూర్తిగా విజయవంతం చేస్తాడు.

మార్పు ఎక్కడ రావాలి? సుమిత్ర తీవ్రంగా ఆలోచించింది. అసలు కేవలం కట్నకానుకల ప్రాతిపదికగా ముక్కుమొహం తెలియని వ్యక్తిని తెచ్చి తల్లిదండ్రులు కట్టబెడితే గొర్రెలా తల వంచుకుని అత్తారింటికి వెడుతూ ఆడది అక్కడే తప్పటడుగు వేస్తోంది. పరాయి ఇంటికి ఒంటరిగా వెడుతున్నాననే స్పృహ ఆమెకి వుండటం లేదు.

భర్త కేవలం శారీరక అవసరాలు కోసే వాడు మాత్రమే. అక్కడ రక్తసంబంధీకులు తన వాళ్ళంటూ ఎవరున్నారు. అంతా భర్త తరఫు జనమే. అత్తకి. తనకి తగాదా ఏర్పడితే భర్త చేరేది తల్లి పక్షమే కాని తన వైపు కాదు. నిర్భీతిగా, నిర్లక్ష్యంగా తల్లితో చేతులు కలిపి భార్యను సజీవ దహనం చేయడానికి అతను సంకోచించడు. స్త్రీ ముందు ఆర్థికంగా నిలదొక్కుకుని తరువాత వివాహం చేసుకుంటే ఆ సమస్య కొంత వరకు పరిష్కారం అవుతుందేమో.

అసలు వివాహ వ్యవస్థలోనే ఎన్ని లోపాలు! ఎవిరకి నచ్చినవారిని వారు పెళ్ళి చేసుకోడానికి వీలులేకుండా సామాజికంగా, ఆర్థికంగా ఎన్ని ప్రతిబంధకాలు!

సమాజమే ఆ వివాహమనే పునాదిపై నిలబడింది కనుక స్త్రీకి పెళ్ళి చేసుకోక తప్పదు. అయితే నచ్చని జీవితం ఆమెకి ఎదురైనవాడు ఇవతలికి వచ్చి తన బతుకు తాను బతకగలగాలి. భార్య తప్పకుండా తిరిగి వస్తుందని ధీమాగా వున్న రామ్మూర్తి ఆమె ఇక శాశ్వతంగా రాదలచుకోలేదు అని తెలిసిన తరువాత ఏమైపోతాడో. అవమాన భారంతో కృంగిపోతాడేమో. విరక్తి లాంటి నవ్వు సుమిత్ర పెదాల మీద కదిలింది. నిజానికి అత్తవారింట్లో ఆ రకమైన పరిస్థితులకి మగవాడే కారణమవుతున్నాడు. చాలా సందర్భాలలో ఆర్థిక అవసరాలకు తల్లీతండ్రీ కొడుకుపై ఆధారపడవలసి రావడం పెళ్ళి కావడంతోనే కొడుకు ఎక్కడ మారిపోతాడో అన్న భయంతో రాక్షస స్వభావాన్నీ అలవర్చుకోవడం జరుగుతోంది. భార్య లేదా తల్లి

వీరిలో ఒక్కరికే ప్రాధాన్యం ఇవ్వడం మాని తగిన వ్యక్తిత్వంతో మగవాడు మెలగుతూ ఎవరికి ఇవ్వవలసిన గౌరవం, మర్యాద వారికి ఇస్తూ బతికితే వరకట్నం హత్యల వరకు అత్తాకోడళ్ళ ఘర్షణలు ఎందుకు వెడతాయి?

తన మాదిరిగా కూతురు కష్టాలు పడకూడదని దృఢంగా నిర్ణయించుకుంది సుమిత్ర. పుట్టింట్లో వున్న ఆరు నెలలలో కష్టపడి చదివి బ్యాంక్ టెస్టులు రాసింది. తెలంగాణాలో ఓ ఊరిలో పోస్టింగ్ ఇస్తూ ఆర్డర్లు పంపారు.

అక్కడికే ప్రయాణమై వెడుతోంది. రామ్మూర్తి భార్యాపిల్లలని గౌరవించి ప్రేమ ఇచ్చిపుచ్చుకునే తత్వం తెచ్చుకుంటే తన దగ్గరికి బదిలీ చేయించుకుని వస్తాడు. ఒకవేళ రాకపోయినా ఆత్మస్థైర్యంతో బతుకు గడపడానికే స్థిర నిశ్చయం చేసుకుని ముందుకి సాగుతోంది సుమిత్ర.

'ఇది భవిష్యత్తుకి బాటే సుమా' అని ధైర్యం చెబుతున్నట్టు రైలు పట్టాలపై పరుగులు తీస్తోంది. ●

---

వచ్చే వారం

# జ్ఞాతమూ– అజ్ఞాతమూ

ఈ వారం కథ — సింగమనేని నారాయణ